ప్రజాశక్తి

గురువారం 6 జులై 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సేద్యానికి ఊపు

- గుంటూరు,పల్నాడు జిల్లాల్లో భారీ వర్షం
- పల్లపు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

నైరుతీ రుతుపవనాల ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. బుధవారం రెండు జిల్లాల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఒక మోస్తరునుంచి భారీ వర్షం కురిసింది. గుంటూరులో సాయంత్రం సమయంలో కుండపోతగా వర్షం కురవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మంగళగిరి, తాడేపల్లి,పెదకాకాని, మేడికొండూరు, తెనాలి, దుగ్గిరాల, సత్తెనపల్లి, తాడికొండ, పత్తిపాడు తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో ఒక మోస్తరుగా వర్షం కురిసినట్టు సమాచారం అందింది. పెదకాకాని వద్ద పిడుగులు పడ్డాయి. గుంటూరులో సాయంత్రం 4 గంటల నుంచి వేర్వేరు ప్రాంతాల్లో భారీ వర్షం కురవడం వల్ల రోడ్లపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం కల్గింది. మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్ స్తంభించింది. అరండల్‌పేట బ్రిడ్జిపై నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. తాజాగా కురుస్తున్నవర్షాల వల్ల జిల్లాలో ఖరీఫ్ సాగుకు ఉపయోగం ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకుమందకొడిగా సాగిన ఖరీఫ్ సేద్యం రెండు మూడు రోజులల్లో ఊపందుకుంటుందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభం అయిన వర్షాలు క్రమంగా ఊపందుకోవడం వల్ల జిల్లాలోని కొన్ని మండలాల్లో నెలకొన్న వర్షాభావం తాత్కాలికంగా తొలగిపోయింది. గత నెలలో గుంటూరు,పల్నాడు జిల్లాల్లో చాలావరకు సాధారణ వర్షంపాతం నమోదు కాగా 27 మండలాల్లో లోటు పరిస్థితి ఏర్పడింది. జులైలో వర్షాలు మెరుగుపడటంతో సేద్యానికి అనుకూల వాతావరణం ఏర్పడుతోంది. దీంతో రైతులు సాగుకు సిద్ధం అవుతున్నారు. గుంటూరు జిల్లాలో జూన్ నెల మొత్తం 97.1 మిల్లీ మీటర్లవర్షం కురవాల్సి ఉండగా ఇప్పటివరకు 105.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జులైలో 164.9 మిల్లీ మీటర్ల వర్షపాతం అవసరం కాగా మొదటి నాలుగు రోజుల్లోనే 61.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది.

▶ 2లో

గుంటూరు నగరంలోని నేతికొట్ల సందులో నిలిచిన వర్షపు నీరు

వైద్యులు, పోలీసులపై చర్యలు

వైద్యం చేయనందుకు, కేసు పెట్టనందుకు సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆదేశం

2లో

కంతేరులో బాధితులకు విక్టర్ ప్రసాద్ పరామర్శ

పల్నాడులో దారుణం

- ఆస్తి వివాదం నేపథ్యంలో కుటుంబం హత్య
- ధూళిపాళ్లలో తల్లి, కుమార్తె, కుమారుణ్ణి చంపిన బంధువులు

మెయిన్‌లో

రబ్బర్ వేలిముద్రతో దారిమళ్లింపు

గణపవరం వద్ద 170 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - చిలకలూరిపేట, గుంటూరు జిల్లాప్రతినిధి

రేషన్ డీలర్లు, ఎమ్‌డియు వాహనాల ఆపరేటర్లు రేషన్ పంపిణీలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈపోస్ మిషన్‌లో బయోమెట్రిక్ చేతి వెళ్లకు పోలిన రబ్బర్‌ను వినియోగించి అక్రమాలకు పాల్పడుతున్నట్టు విజిలెన్సు అధికారుల విచారణలో వెల్లడయింది. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం నుంచి తూబాడుకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ 170 బస్తాల రేషన్ బియ్యంను విజిలెన్సు అధికారులు బుధవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. రెండు

▶ 2లో

స్వాధీనం చేసుకున్న బియ్యం వద్ద అధికారులు

ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధిత ఎస్టీలు

ఎస్టీలకు రూ.30 లక్షల మోసం

గృహ నిర్మాణం పేరుతో తీసుకున్న వాలంటీర్

ప్రజాశక్తి-అమరావతి

గృహ నిర్మాణం పేరుతో నిరుపేదలైన ఎస్టీల నుండి భారీగా డబ్బులు దండుకున్న వాలంటీర్‌పై చర్యలు తీసుకోవలని సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను నిర్మిస్తామంటూ అమరావతికి చెందిన వాలంటీర్ కె.దినేష్ ఒక్కొక్కరి వద్ద నుండి రూ.70 వేలు చొప్పున సుమారు రూ.30 లక్షలు తీసుకున్నారని, గృహాలను నిర్మించకుండా ప్రభుత్వ బిల్లులను సైతం వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నారని చెప్పారు. లబ్ధిదార్ల వద్ద ఇంటి పట్టా, బ్యాంకు బుక్, ఏటీఎం కార్డులు సైతం వాలంటీర్ తీసుకున్నాడని, అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వాలంటరీ పై కేసు నమోదు చేసి అవినీతికి పాల్పడ్డ డబ్బుని వెనక్కి తీసుకొని పేదలైన ఎస్టీలకు న్యాయం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా తమకు జరిగిన అన్యాయంపై బాధితులు బుధవారం పోలీసులను

విద్యుత్ అదనపు భారాలపై పోరాటం

- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్
- నరసరావుపేటలో రిలేదీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజలపై విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు చేసే ఉద్యమాలకు సిపిఎం ఎల్లప్పుడూ మద్దతుగా నిలవడంతోపాటు పోరాటంలోనూ భాగస్వామ్యం అవుతుందని చెప్పారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పల్నాడు జిలా కేంద్రమైన నరసరావుపేట స్టేషన్ రోడ్‌లోని స్థానిక గాంధీ పార్క్ వద్ద ఈనెల 10 తేదీ వరకు నిర్వహించే రిలే నిరాహార దీక్షలు బుధవారం ప్రారంభమాయ్యాయి. మొదటి రోజు దీక్షను ఎంసిపిఐ (యు) చేపట్టగా దీక్షలను ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కోశాధికారి డి.శివకుమారి పూలదండ వేసి ప్రారంభించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014 నుండి 2019 వరకు 2021 ఏడాదికి సంబంధించి విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ భారాలపై అన్ని ప్రజా సంఘాలు ఏకమై పోరాటం ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం క్మృవ్యవసాయ మోటార్లకు మీటర్లు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తిరస్కరించాయని వైసిపి ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్రంలో తూచ తప్పకుండా అమలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత

▶ 2లో

దీక్షల్లో ఎంసిపిఐయు కార్యకర్తలు

వైద్యులు, పోలీసులపై చర్యలు

వైద్యం చేయనందుకు, కేసు పెట్టనందుకు సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆదేశం

కంతేరులో బాధితులకు విక్టర్ ప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని కంతేరులో గతనెల 22న జరిగిన దాడిలో బాధితులైన ఎస్సీలను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంతేరులో జరిగిన దాడి ఘటనలో కేవలం ఎస్సీలను చిన్నచూపు చూసి వారి మీద కేసులు కట్టడం చాలా అన్యాయమని అన్నారు. దాడి చేసిన వారిపై మళ్లీ ఛార్జీషీటు దాఖలు చేయాలని, అందులో కొత్తగా మరికొన్ని సెక్షన్లు పెట్టాలని చెప్పారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారికి శిక్షలు పడేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దాడి జరిగిన రోజు ఆసుపత్రిలో చికిత్స చేయడానికి నిరాకరించిన జిజిహెచ్ వైద్యులను సస్పెండ్ చేయాలని, తాడికొండ సిఐని సస్పెండ్ చేయాలని అన్నారు. దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎస్సీ కమిషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారికి అందించాల్సిన సాయం వెంటనే అందించాలని అన్నారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

'అసైన్డ్' కౌలుపై చంద్రబాబుకు వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలోని దళితులు, ఇతర పేదలకు చెందిన అసైన్డ్ రైతులకు ప్రభుత్వం కౌలు చెల్లించకుండా నిబంధనల పేరుతో ఇబ్బందులు పెడుతోందని టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఉద్దండరాయునిపాలేనికి చెందిన పులి సువార్త అన్నారు. ఈ విషయాన్ని టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబును బుధవారం మహిళా నాయకులతో కలసి వెళ్లి అసైన్డ్ రైతులకు కౌలు చెల్లింపులో ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను వివరించారు. విచారణ పేరుతో ఏళ్ల తరబడి జాప్యం చేసింది చాలక భూమి వివరాలకు సంబంధించిన పత్రాలు ఇస్తేనే కౌలు అంటూ అసైన్డ్ రైతులను మనో వేదనకు గురిచేస్తున్నారని విన్నవించారు. ఎవరూ అధైర్య పడవద్దని, అసైన్డ్ రైతులకు టిడిపి అండగా ఉంటుందని చంద్రబాబు చెప్పారని ఆమె పేర్కొన్నారు.

విద్యుత్ అదనపు భారాలపై పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

కాలనిలకు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ అంటూ మోసం చేశారని, వేలకు బిల్లులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు, లాభాలు చేకూర్చేందుకు స్మార్ట్ మీటర్ల విధానం తీసుకువచ్చిందని, వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించి ఉచిత విద్యుత్ పథకానికి మంగళం పాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ఎంసిపిఐ (యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి తుమాటి శివయ్య మాట్లాడుతూ పల్నాడు పౌర హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు పేరిట అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపడం దుర్మార్గమన్నారు. విద్యుత్ సంస్కరణల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పద్ధతులు మార్చుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, జైభీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జి.జాన్‌పాల్ ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి షేక్ మోహిద్దీన్ బాషా, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమాటి మణికంఠ, కుమారి, ఎం.నాగేశ్వరరావు, చంద్రకళ పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో అన్ని రకాల ఆపరేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కష్ణ బాబు దష్టికి తీసుకు వెళ్లారు. ఈమేరకు కృష్ణబాబు ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కష్ణ బాబు మాట్లాడుతూ నాట్కో క్యాన్సర్ అభివద్ధి కి, నిర్వహణ కోసం కామన్ బ్యాంకు అకౌంట్ తెరవాల్సిందిగా ఆదేశించారు.ఆస్పత్రి అభివృద్ధికి రూ.4 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 161 పోస్టులతో పాటు ట్రామాకేర్ సెంటర్ లో ఖాళీగా ఉన్న మరో 19 పోస్టులను ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకుని డి యం ఈ, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కి వివరాలు పంపించాలని అయన ఆదేశించారు. వారి అనుమతి తీసుకుని సత్వర నియామకాలు చేపట్టాలని ఆయన సూచించారు. రోగులకు ఇబ్బందులు లేకుండా చూసే విధంగా సాధ్యమైనంత త్వరగా నియామకాలు జరపాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి ని ప్రతిష్టత్మాకంగా తీసుకుని అన్నీ రకాల అవయవ మార్పిడి, కాంక్లియర్ ఇంప్లాంట్, మొకీళ్ళ మార్పిడి ఆపరేషన్ లను రెగ్యులర్ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను ఆరోగ్య శ్రీ నిధుల నుంచి తీసుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రతిపాదనలు పంపించాలని ఆయన ఆదేశించారు.

జిజిహెచ్‌లో వివిధ వార్డుల్లో, ఐ సి యు, క్యాజువాల్టి, శిదిలావస్థ లో ఉన్న మరుగు దోడ్లు, ఐ సి యు వార్డుల్లో పగిలిపోయిన ఫ్లోరింగ్, సీలింగ్ మరమ్మతుల కోసం రూ.62.50 లక్షలు సరిపోవని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కష్ణ బాబు దష్టి కి తీసుకుని వెళ్లారు. ఇందులో కోసం దాదాపు మూడు నుంచి నాలుగు లక్షల వరకు మారమ్మతుల కోసం కావాలని ఆయన సూచించగా అందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఏ పి యం ఎస్ ఐ డి సి ఇంజనీరింగ్ శాఖ అధికారుల తో చర్చించి ప్రతిపాదనలు పంపించాలని ఆయన ఆదేశించారు. వెంటనే బడ్జెట్ కేటాయిస్తానని ఆయన తెలిపారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ఆసుపత్రి అభివద్ధి కోసం మూడు కోట్ల కు అనుమతి ఇవ్వడంపై పలువురు వైద్యులు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కు బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ సుధీర్ బాబు, డాక్టర్ రాధికా, డాక్టర్ బి సుధాకర రెడ్డి, ఎడి నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రొఫెసర్లతో సమావేశమైన డాక్టర్ కిరణ్‌కుమార్

జిజిహెచ్‌కు సిరంజీలు, మాస్కులు అందచేత

జిజిహెచ్ అభివృద్ధికి వైద్యులు, స్వచ్చంద సంస్థలు ముందుకు వచ్చి సాయం చేయడం అభినందనీయమని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం జిజిహెచ్ సూపరింటెండెంట్ కు పలువురు వైద్యులు వైద్య పరికాలను అందచేశారు. పిడియాట్రిక్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ పద్మాలత, డాక్టర్ మోహన్ చంద్ర, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ వీరశ్వర రావు, డాక్టర్ రవీంద్ర నాయక్ లు సిరంజలు ఇవ్వగా సిబ్బంది కె హరీష్, సి హెచ్ అశోక్ కుమార్ మాస్క్ లను అందచేశారు.

రబ్బర్ వేలిముద్రతో దారిమళ్లింపు

(మొదటి పేజీ తరువాయి)

వేర్వేరు లారీల్లో ఒక్కో వాహనంలో 85 బస్తాల చొప్పున తరలిస్తుండగా విజిలెన్సు అధికారులు పట్టుకున్నారు. డ్రైవర్లు యర్రా సుధీర్ కుమార్, గారపాటి వెంకటేశ్వరరావులను విచారించగా నూతక్కి నాగేశ్వరరావు అనే వ్యక్తి చెప్పిన విధంగా గణపవరం నుంచి తూబాడుకు రేషన్ తీసుకువెళ్తున్నట్టు విజిలెన్సు అధికారుల విచారణలో వెల్లడించారు. అనంతరం నాదెండ్ల, గణపవరంలో చౌకధరల దుకాణాలను తనిఖీ చేయగా గణపవరం లో ఉన్న 17వ నెంబరు చౌక ధరల దుకాణం రేషన్ బియ్యం నిర్దేశిత నిల్వ కంటే 8.85 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్టు గుర్తించారు. సంబంధిత డీలర్‌పై కేసు నమోదుకు విజిలెన్సు అధికారులు ఆదేశాలు ఇచ్చారు. గణపవరంలో 41వ దుకాణంకు సంబంధించిన ఎండియు వాహనం ఆపరేటర్ పెంటల వీరయ్యకు తన వేలిముద్రలతో పోలిన ప్లాస్టిక్ రబ్బర్ థంబ్‌ను తయారు చేసి తన సహాయకుడు నెట్టిగల రాజశేఖర్‌కు ఇవ్వగా అతను 41వ నెంబరు దుకాణంలో డీలర్ గొడుకు వీరాంజనేయులుతో కలిసి మోసపూరిత విధానంలో స్టాక్ పంపిణీ చేస్తున్నట్టు గుర్తించారు. ఈ మేరకు డీలర్, ఆపరేటర్, రాజశేఖర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. విజిలెన్సు ఎస్‌పి ఈశ్వరయ్య పర్యవేక్షణలో సిఐ శ్రీహరిరావు, తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, ఎస్‌ఐ ఎం.రామచంద్రయ్య, ఎఫ్‌ఆర్వో షేక్ సైదులు, సీఎస్‌డీటీ టి.కొండారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ప్రత్తిపాడు : కార్డు దారుల నుంచి కిలో రేషన్ బియ్యం రూ.10-12కు కొనుగోలు చేసి అక్కడే ఒక ఇల్లు అద్దెకు తీసుకొని అందులో బద్ర పరచి అర్ధరాత్రి సమాయంలో వాటిని తరలిస్తున్నారు. బుధవారం ప్రత్తిపాడు ఎస్‌ఐ రవీంద్రబాబుకు అందిన సమాచారం మేరకు మండలంలోని రావిపాటివారిపాలెంలోని ఎస్‌సి కాలనీలో కాకిరాల చిన్నమ్మాయి ఇంటిలో అక్రమముగా నిల్వ ఉంచిన 13 ప్లాస్టిక్ సంచుల్లోని 640 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకునానరు. కుంభా కల్యాణ్ అనే అతనిని అదుపులోకి తీసుకున్నారు. సదరు బియ్యం రవాణా కోసం వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మార్కెట్ సెంటర్‌లో

సేద్యానికి ఊపు

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడుజిల్లాలో జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది.జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను గత నాలుగు రోజుల్లో 13.2 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అయినట్టు అధికార వర్గాలు తెలిపాయి. వర్షాలు మరోవారం కొనసాగితే పత్తి, మిర్చి సాగుకు రైతులు సమాయత్తం అవుతారు. ఇప్పటికే కొంత మంది పత్తిసాగుపై దృష్టి సారించారు. పల్నాడు జిల్లాలో 3.04 లక్షల ఎకరాలకు గాను 24 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటారు. గుంటూరు జిల్లాలో పత్తిసాగుకు రైతులు భూమిని సిద్ధం చేశారు. ముందస్తు ఖరీఫ్‌లో భాగంగా తొలకరి పంటలుగా కొంత మంది రైతులు నువ్వు, పెసర, మినుము, జూట్,జనుము,గ్రీన్ మెన్యూర్ పంటలను సాగు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

23 సార్లు ఢిల్లీ వెళ్లి సాధించిందేమిటి?

మన్నవ మోహనకష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

లోక్‌సభలో 22 మంది ఎంపీలు, 9 మంది రాజ్యసభ సభ్యులు కలిపి పార్లమెంటులో నాలుగవ అతిపెద్ద పార్టీగా ఉన్న వైసీపీ నాలుగు ఏళ్లలో విభజన చట్టం హామీల అమలుగానీ, రాష్ట్రానికి కొత్తగా సాధించిన ప్రాజెక్టులు, నిధులుగానీ శూన్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజక వర్గ నాయకులు మన్నవ మోహనకష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విభజన అనంతరం రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేకహెూదా, హామీల అమలు, రైల్వేజోన్, వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిధులు, కడప ఉక్కు పరిశ్రమ, పెట్రో వర్సిటీ, విశాఖ- చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ వంటి హామీల సాధనకు వైసీపీ ఎంపీలు చేస్తున్న ప్రయత్నం ఏంటని, సాధించింది ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే 23 సార్లు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలన్నారు. ప్రత్యేక హెూదా కోసం 2018లో రాజీనామాల పేరుతో హడావుడి చేసి, దీక్షకు దగిన వైసీపీ ఎంపీలు అధికారంలోకి వచ్చాక హెూదా గురించి ఒక్కరోజు కూడా కేంద్రాన్ని నిలదీయలేదన్నారు. టీడీపీ హయాంలో రూ.55,548 కోట్లతో పోలవరం ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధం చేసి టెక్నికల్ కమిటీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సలహా కమిటీ 2019 ఫిబ్రవరిలోనే ఆమోదించినా అనేక విమర్శలు చేసిన జగన్‌రెడ్డి, ఇప్పుడు అదే మొత్తాన్ని కేంద్రం వద్ద నాలుగేళ్ల నుంచి ఆమోదముద్ర వేయించుకోవడానికి తిరుగుతూనే ఉన్నారన్నారు. షెడ్యూల్ 9, 10 కింద ఉన్న రూ.1.42 లక్షల కోట్ల విలువైన 142 సంస్థల పంపిణీ కోసం ఒక్కరోజు కూడా ప్రయత్నించలేదని, తనపై ఉన్న కేసుల మాఫీ కోసమే ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారన్నారు. మోదీని కలిసిన తరువాత మీడియాతో మాట్లాడకుండానే అమరావతికి రావడంలో ఆంతర్యమేమిటో జగనే చెప్పాలన్నారు.

దేవానంద్‌రెడ్డికి మేడ్ నాయకులు అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.దేవానందరెడ్డికి మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయీస్(మేడ్) రాష్ట్ర అధ్యక్షులు అభినందనలు తెలిపారు. బుధవారం దేవానంద్‌రెడ్డిని గొల్లపూడిలోని రాష్ట్ర పరీక్షల విభాగం సంచాకుల కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించటంతోపాటు, సకాలంలో ఫలతాలు విడుదలకు చర్యలు తీసుకున్నారని, అంతే కాకుండా ప్రతిష్టాత్మక జాతీయ స్థాయిలో జాతీయ విధాన నిర్ణాయక సంస్థ ఎన్‌సిఆర్ఎఫ్ కమిటీలో దక్షిణ భారత దేశంలోనే ఏకైక సభ్యుడిగా దేవానంద్‌రెడ్డి నియమితులయ్యారని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. దేవానందరెడ్డిని సన్మానించిన వారిలో పేరకలపూడి రమేష్, పెద్దిపాగ బాబు తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధంతో ఒకరి హత్య

గుంటూరులో ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఏకంగా ప్రియుడుతో కలసి భర్తనే హత్య చేసిన ఘటన నల్లపాడు పోలీసుస్టేషన్ పరిధిలో లాల్‌పురం శివారు భవానీపురం వద్ద ఈనెల ఒకటో తేదీన జరిగింది. ఈ ఘటన రెండో తేదీన వెలుగుచూసింది. డిఎస్‌పి మహబూబ్ భాషా కథనం ప్రకారం స్థానిక కష్ణబాబు కాలనీలో ఉండే షాహీనాకు పదేళ్ళ క్రితం షేక్ బాషా అలియాస్ వలి(30) తో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. షాహీనా పది నెలలు క్రితం ఒక అపార్ట్మెంట్ లో పని మనిషిగా చేరింది. అదే అపార్ట్మెంట్ లో షబ్బీర్ అనే యువకుడు కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం బాషాకు తెలియదు. ఇద్దరి మధ్య అడ్డుగా ఉన్న బాషాను తొలగించుకుంటే కలిసి జీవించవచ్చని షాహీనా, షబ్బీర్ అనుకున్నారు. అడ్డుగా ఉన్న బాషాను తొలగించుకోవడానికి హత్య పథకం రూపొందించారు.

షబ్బీర్ తనకు బంధువైన రఫికి విషయం చెప్పాడు. రఫీ కొత్త సిమ్ కొనుగోలు చేసి బాషాకు ఫోన్ చేశాడు. తనకి రెండు లారీలున్నాయని వాటికి పెయింట్ వేయడానికి రావాలని బాషాకి చెప్పాడు. ఆవిధంగా బాషాతో పరిచయం పెంచుకున్నాడు. బాషాకు కొంత డబ్బు కూడా అడ్వాన్స్ గా ఇచ్చాడు. సాన్నిహిత్యం పెరగడంతో బాషాకు మద్యం సేవించడానికి రావాలని ఈ నెల ఒకటో తేదీన కృష్ణబాబు కాలనీకి పిలిచారు. మద్యం త్రాగటానికి వచ్చిన ఒంటరిగా వచ్చిన బాషాను రఫీ, షబ్బీర్ కలిసి అత్యంత్య దారుణంగా కత్తులతో నరికి చంపారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాషా సెల్ ఫోన్ పై దష్టి సారించారు. ఒక ఫోన్ నెంబర్ పై అనుమానం వచ్చిన పోలీసులు ఆ సిమ్ కొనుగోలు చేసిన వారిపై దష్టి పెట్టారు. సిమ్ కొనుగోలు చేసిన రఫిని పట్టుకున్నారు. దీంతో బాషా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. బుధవారం నిందితులు షాహీనా, షబ్బీర్, రఫీలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు.

'అక్రమాలను ప్రశ్నిస్తే దుష్ప్రచారం చేస్తారా?'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నియోజకవర్గంలో చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తే వైసీపీ నాయకులు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పోలీసులను అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు దందాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల బ్రాహ్మణపల్లి లో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రమాదవశాత్తు చనిపోయిన యారగాని కోటేశ్వరరావు కుటుంబంతో వైసిపి నాయకులు కొంతమంది పత్రిక విలేకరులు కలిసి తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా స్టేట్మెంట్లు ఇవ్వాలని ఒత్తిడి చేశారని, ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం కాకుండా ఇలా తప్పుడు స్టేట్మెంట్లు ఇవ్వాలని చెప్పటం దుర్మార్గమని అన్నారు. గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

రైలు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

కదులుతున్న రైలు ఎక్కుతూ కాలుజారి ప్రమాదవశాత్తు రైలు కింద పడి ఓ వృద్ధుడు మృతి చెందాడు. మంగళవారం అర్ధరాత్రి 12:30 గంటలకు ధర్మవరం ఎక్స్ప్రెస్ వినుకొండ రైల్వేస్టేషన్‌లో కదులుతున్న క్రమంలో ప్రకాశం జిల్లా పెద్దరావిపాడు గ్రామానికి చెందిన తాతపూడి శాంసన్ (60), రైలు ఎక్కబోయి కాలుజారి కింద పడటంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రునికి తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

ప్రజాశక్తి - మేడికొండూరు

గుంటూరు రూరల్ మండలం చినపలకలూరు సమీపంలోని పదో నెంబర్ కొండ కోరి వద్ద మైనర్ బాలిక అనుమానాస్పద స్థితిలో బుధవారం మతి చెందింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మేడికొండూరు మండలం పేరేచర్ల తెల్ల క్వారీ కాలనీకి చెందిన ఎం.స్వాతి(17) గా పోలీసులు గుర్తించారు. ముఖం మీద బలమైన గాయాలు, తీవ్ర రక్తస్రావం జరిగి హదయం కొండల మధ్య పడి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసి ఉండవచ్చని స్థానికులు అనుమానాలం వ్యక్తం చేస్తున్నారు. నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు నల్లపాడు సిఐ బి.శ్రీనివాసరావు తెలిపారు.

నారా ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నారా ఫౌండేషన్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండల పారిదిలో గణపవరం గ్రామంలో ఆర్థికంగా వెనుక బడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని బుధవారం చేశారు. ఈ సందర్భంగా నారా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ నిరంతరం కష్టపదుతున్న కార్యకర్తల బాగోగులు చాడటం ధ్యాయామన్నారు. వీరి వైద్య ఖర్చులు నిమిత్తం పిల్లి రాజేష్, బొప్పుడి నాదేంద్రమ్ అనే ఇద్దరికి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.20 వేలను నారా ఫౌండేషన్ సభ్యులు అందించారు.

పన్నులు పెంచి ప్రజలను పీడిస్తున్నారు : టిడిపి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని గణపవరంలో 10వ రోజున మీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక 5వ వార్డులోని పోలేరమ్మ గుడి బజారులో మున్సి పల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆయన ప్రచారం చేశారు. జగన్ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, చెత్త పన్ను, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్ను పెంచి పీడిస్తున్నారని ప్రజలు తన దృష్టికి తెచ్చారని అన్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్న సురక్ష ద్వారా ఇంటిముంగిటకే ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వార్డు సచివాలయంలో ప్రారంభించారు. ప్రజలకు ఏది అవసరమో ముందుగా ప్రభుత్వమే గుర్తించి వారి ఇంటి ముంగటికే వెళ్లి అన్ని సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమకు సర్టిఫికెట్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటికప్పుడే ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గృహసారథులు, వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ అధికారులు అందరినీ భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. కుల, వివాహ, జనన, మరణ, కుటుంబ తదితర సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండల ప్రజలకు అవసరమైన వివిధ రకాల ధ్రువ పత్రాల పంపిణీలో జాప్యాన్ని నివారించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు.జెట్టిపాలెంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభకు సర్పంచ్ డి. ఉదయ్‌కుమారి అధ్యక్షత వహించారు సుమారు 129 మందికి వివిధ రకాల ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	49,472
మిర్చి ఎగుమతి	:	53,538
మిర్చి నిల్వ	:	16,850

మిర్చి ధరలు

రూపాయలలో

334	12,000 - 23,500
నెం.5	10,500 - 20,000
273	11,000 - 22,000
341	10,000 - 23,500
సూపర్ 10	16,000 - 21,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 25,000
బడిగి	11,000 - 26,000
దేవనూరు డీలక్స్	12,500 - 21,200
తాలుకాయలు	6,000 -14,000
ఎసి	
334	10,500 - 23,000
నెం.5	17,700 -17,700
273	21,000 - 21,000
341	12,000 - 22,000
తేజ	10,000 - 25,000
బడిగి	16,000 - 26,000
దేవనూరు డీలక్స్	23,000 - 23,000
తాలుకాయలు	6,000 -13,500

హత్యకేసులో ఒకరికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

వ్యక్తి హత్య కేసులో తుఫాన్ నగర్‌కు చెందిన అంగలకుర్తి పుల్లయ్య అలియాస్(పులి)కు జీవిత ఖైదు, రూ.500 జరిమానా విధిస్తూ రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వి.ఎ.ఎల్ సత్యవతి బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గుంటూరు, తుఫాన్ నగర్ 2వ లైనుకు చెందిన షేక్.నాగకుమార్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి 13 సంవత్సరాల క్రితం శేషం రాణితో వివాహం జరిగింది. రాణి చిన్నత్త, అంగలకుర్తి పుల్లయ్య, పుల్లయ్య తండ్రి మంగరాజు తుఫాన్ నగర్ రైలు కట్టపై నివాసం ఉండే వారు. పుల్లయ్య, మంగరాజుపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిద్దరిపై గతంలో రౌడీషీట్ కూడా ఉంది. 2020 మార్చి 13న మధ్యాహ్నం పుల్లయ్య ఆటో డ్రైవర్ షేక్.నాగకుమార్ ఇంటి వద్దకు వచ్చి, అతని భార్య గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఈ విషయాన్ని రాణి ప్రశ్నించటంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరం చోటు చేసుకుంది. అక్కడున్న వారు ఇరువుర్ని సర్దిచెప్పి పంపించేశారు. ఈ విషయాన్ని రాణి తన భర్తతో చెప్పటంతో అతను పుల్లయ్య, మంగరాజు ఇంటికి వెళ్లి ఈ విషయం గురించి అడగ్గా మాటా మాటా పెరిగి, ఆటో డ్రైవర్ నాగకుమార్ పక్కనే ఉన్న పచ్చడి బండ తీసుకొని పుల్లయ్యను కొట్టాడు. దాంతో పుల్లయ్య అక్కడి నుండి పారిపోయాడు. 19వ తేదీ మధ్యాహ్నం 1 గంట సమయంలో పుల్లయ్య ఒళ్లంతా కోసుకున్న గాయాలతో నాగకుమార్ ఇంటివైపు చూసుకుంటూ హెచ్చరిస్తూ వెళ్లాడు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో నాగకుమార్ డ్యూటీ నుంచి వచ్చి, భోజనం తర్వాత సమీపంలోని ఆటస్థలానికి వెళ్లాడు. ముందు జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని అతని భార్య కూడా పది నిముషాల తర్వాత అక్కడికి వెళ్లింది. నాగకుమార్ అక్కడున్న నవీన్, పవన్, అంకమ్మరావు, గోపి, కోటి మరికొంతమందితో మాట్లాడుతుండగా పుల్లయ్య, మంగరాజు రోకలి బండలతో వచ్చి, నాగకుమర్‌ను తలపై బలంగా కొట్టారు. అక్కడున్న వారంతా అడ్డుకునే ప్రయత్నం చేయటంతో పుల్లయ్య, మంగరాజు అక్కడి నుండి పరారయ్యారు. నాగకుమార్ రక్తం మడుగులో కింద పడిపోయాడు. అతని భార్య నాగకుమార్‌ను జిజిహెచ్‌కు తీసుకెళ్లింది. అయితే అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. దీంతో శేషం రాణి పట్టాభిపురం పోలీసు వారికి ఫిర్యాదు చేసింది. అప్పటి సిఐ జి.పూర్ణచంద్రరావు కేసు విచారించి, చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణకు ముందే అంగలకుర్తి మంగరాజు చనిపోవటంతో కేసు విచారణ పుల్లయ్యపై జరిగింది. కోర్టులో కేసు రుజువు కావటంతో న్యాయమూర్తి పైమేర తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున పాతూరి మధుసూదనరావు వాదించారు. కోర్టు మానిటరింగ్ సెల్ ఎస్.ఐ.గాజుల శివకుమార్, కోర్టు కానిస్టేబుల్ చంద్రశేఖర్‌రెడ్డి సాక్షుల్ని ప్రవేశపెట్టటంలో మంచి చొరవ చూపించారు.

ప్రకటన

మానేపల్లి జ్యోతిశైలజ భర్త శిరం పాండురంగారావు అను నేను ఈ పత్రికా ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది. 20-3-2023న నేను చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంకు వద్ద నుండి మురికిపూడికి నా స్కూటీపై ప్రయాణిస్తూ నా హ్యాండ్ బ్యాగ్‌ను హ్యాండిల్‌కి తగిలించినాను. అందులో ఐసిఐసిఐ చెక్కుబుక్కు నెం. 012211 నుండి 012260 వరకు చెక్కులు గలవు. మార్గమధ్యంలో రామచంద్రాపురం గ్రామం వద్ద చూసుకోగా చెక్కుబుక్కు, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ కలిగిన బ్యాగు పోయినట్లు తెలిసినది. కావున ఈ బ్యాగు దొరికిన ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించి అందించగలరని మనవి. సదరు చెక్కులు నేను ఎవరికి ఇవ్వలేదు. ఎవరైనా అక్రమంగా వినియోగించినట్లయితే అది నన్ను బద్దురాలిని చేయజాలదు మరియు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వుంటుందని గమనించగలరు.

ఇట్లు
చిలకలూరిపేట. ఎం.జ్యోతి శైలజ,
తేది:5-7-2023 చిలకలూరిపేట.
సెల్ : 9705037024

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. NO. 78/2022 IN O.S. NO. 395/2021

Between :
Shaik Mahaboob Subhani ... D.Hr.
And
Nadakuduru Prabhakara Rao ... J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఇ.పి. బాపతు డి.హెచ్.ఆర్. బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ పేర్కొనబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 28-07-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టువారి ఆవరణ నందు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు వేలము నందు పాల్గొనవచ్చును. వేలము షరతులు, వేలము సమయము నందు తెలియ పరచబడును.

వేలము చేయు ఆస్తి వివరము

Guntur District - Duggirala Sub District - Kantamrajukonduru grama panchayat, kantamrajukonduru village, Duggirala Mandal, D.No.258-Ac.14-54 cents, an extent of Ac. 0-56.5 cents of dry land bounded by :
East : Kalva Durga Rao's land
South : Krosuri Ramesh Babu's land
West : Puli Anuradha's land
North : Dayananda Rao's land
within these boundaries an extent of Ac. 0-56.5 cents of dry land
D.Hr. Value ... Rs.1,00,000/-
Ameena Value : Rs. 28,25,000/-
Further hearing Date : 4-8-2023
Tenali
Dt.05-07-2023

దిండు శ్రీనివాస్, B.Com, B.L.
డి.హెచ్.ఆర్. తరపున న్యాయవాది,
తెనాలి.
సెల్ : 9849229704

రోడ్డు పక్క భూములకు గోడ నిర్మిస్తే ఎలా?

● ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంపి, కలెక్టర్‌ను కలిసిన బొప్పూడి, మురికిపూడి రైతులు ● సమస్య పరిష్కారానికి కలెక్టర్ హామీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎపి రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు ఆధ్వర్యంలో బొప్పూడి, మురికిపూడి గ్రామాల రైతులు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సమక్షంలో బుధవారం కలెక్టర్‌ను కలిశారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి, మురికిపూడి గ్రామాల్లోని బైపాస్ రోడ్డు పక్క భూములకు నిర్మాణ సంస్థ గోడలు నిర్మిస్తే రైతులు వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయం చూపి గోడ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. గోడ నిర్మాణం జరిగితే రైతులు భూములు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రోడ్డు నిర్మాణపనులకు అధికారుల, రైతుల అనుమతి పొందే వరకు పనులు నిలిపివేయాలని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ మాట్లాడుతూ రానున్న మంగళవారం హైవే అధికారులతో, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బి.శంకరరావు, బొప్పూడి మాజీ సర్పంచ్ పి. హరి బాబు, రైతులు బి.శ్రీనివాసరావు, జి.నాగేశ్వర తరావు, సిహెచ్ రమణమూర్తి, జి. వెంకట సుబ్బారావు, ఎన్. వీరస్వామి, బి.శ్యామసుందర్ బాబు పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌ను పరిరక్షించండి

● 10,11 తేదీల్లో దీక్షను జయప్రదం చేయండి ● కరపత్రం ఆవిష్కరించిన అంగన్వాడీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సమగ్ర శిశు అబివృద్ధి పథకం ఐసిడిఎస్ ను పరిరక్షించాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటి ఇవ్వాలని, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 10, 11 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన సంఘం జిల్లా విస్తృత సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ఎస్ అహల్య అధ్యక్షత వహించారు. మల్లేశ్వరి మాట్లాడుతూ కొనసాగిస్తూ ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. యూనియన్ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా 2018 లో అంగన్వాడి వర్కర్లకు రూ.1500, హెల్పర్ కు రూ.750, మినీ వర్కర్లకు రూ.1250 పెంచుతున్నామని ప్రకటించినా ఇంత వరకూ అమలు చేయలేదని విమర్శించారు. 2017 నుండి టిఎ బిల్లులు ఇవ్వలేదని, ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాడ్యుటీకి అర్హులని తెలియజేసింది కానీ అమలు చేయ లేదని, ప్రైవేటీకరణ విధానంలో భాగంగా రకరకాల యాపులు తెచ్చి పని భారం పెంచుతోందని విమర్శించారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని మొదలైన డిమాండ్లు చేశారు. సమావేశంలో సత్తెనపల్లి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.కె.సుజాత, ఎస్.అహల్య, కోశాధికారిగా ఎన్ జ్యోతిని ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో ఫిరంగిపురం ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి అంగన్వాడి వర్కర్స్ అంజలి, జ్యోతి పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అంగన్వాడీలు



సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆయుష్ వైద్య శిబిరం వైద్య సేవలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలతో పాటు రోగాలు కూడా వస్తాయని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డయేరియా, టైఫియడ్, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు మొదలగు వ్యాధులు వస్తాయని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యా శాఖాధికారి బాల సుందరరావు పాల్గొని అయుష్ మందులను పంపిణీ చేశారు. కార్య్ర కమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయకిరణ్, యోగా టీచర్ కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

నేడు యాంటీ రాబిస్ టీకాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలను వేయనున్నట్లు చిలకలూరిపేట ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ టి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. రేబిస్ వ్యాధి నిరోధక టీ కాలను పెంపుడు కుక్కలకు, వాటి పిల్లలకు కూడా వేస్తామని, గ్రామ,మండల స్థాయిలో యజమానులకు తెలిపారు. కుక్కలకు, పెం పుడు కుక్కలకు, కుక్క పిల్లలకు ఉచితంగా రాబిస్ మందులు ఇస్తామన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న శునకాల యజమానులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు.

ప్రజాశక్తి-రెంటచింతల

జంతువుల నుంచి మానవులకు అంటూ వ్యాధులు వ్యాపించకుండా అవగాహన కల్పించునున్నట్లు పశు వైద్యాధికారి డాక్టర్ బషీర్ తెలిపారు. కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు వేస్తామని, వాటి యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పిచ్చికుక్క దాడిలో 25 మందికి గాయాలు

● పిడబ్ల్యూడి కాలనీలో ఘటన

● కుక్కను చంపివేసిన పురపాలక సిబ్బంది

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పట్టణంలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. దాదపు 25 మందిని గాయపర్చింది. అందులో పిల్లలు, పెద్దలు ఉన్నారు. పిడబ్ల్యూడి కాలనీలోని బాలుర ఉన్నత పాంశాల దగ్గర నుండి రైలు గేటు మీదుగా, శ్రీనివాస మహల్ సెంటర్, రింగ్ రోడ్డు మీదుగా సదరు కుక్క పరిగెత్తుతూ మనుషలపై దాడులు చేసింది. బాధితులందరూ చికిత్స కోసం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, కమిషనర్ ఇవి రమణ బాబులు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి బాధి తులను పరామర్శించారు. డాక్టర్లను అడిగి ర్యాబిస్ వ్యాక్సిన్ నిల్వలు సరిపడా ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. కమి షనర్ మట్లాడుతూ గత వారం రోజుల నుండి పట్టణంలో తిరిగే వీధి కుక్క లను పట్టిస్తున్నట్లు తెలిపారు. కాగా, పిచ్చి కుక్కను మాచర్ల పుర పాలక సిబ్బంది బుధవారం రాత్రి 8:30 సమయంలో పీడబ్లుడి కాలనీలోని ఇటుక బట్టీల ప్రాంతంలో దానిని చంపివేశారు.

మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, కమిషనర్ ఇవి రమణబాబు

కేక్ కట్ చేస్తున్న పాములయ్య

ఘనంగా పిన్నమనేని పాములయ్య పుట్టినరోజు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రముఖ న్యాయవాది, రంగస్థలం నటులు, దర్శకులు, సాహితీ వేత్త, ఉషోదయ కళాపరిషత్తు అధ్యక్షులు పిన్నమనేని పాములయ్య 69వ జన్మదిన వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఆయన కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో తన తోటి న్యాయవాదులు, బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాది గుమస్తాలు, రంగస్థల నటులు, కళాకారులు, వివిధ కళా సంస్థల అధినేతలు పాల్గొని పాములయ్యకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాములయ్య పుట్టినరోజు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో రంగస్థల నటులు, ఇవి ప్రసాద్ సన్మాన పత్రాన్ని సన్మాన గ్రహీత పాములయ్యకు బహూకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.రాంబాబు, గాయకుడు ప్రసాదు ,బి లక్ష్మయ్య, ఎం సాంబశివరావు, రత్నరాజు, కె. నాగేశ్వరరావు, జి అమర్, కె.శ్రీనివాసరావు, శిఖా ఆదాయం, బెజగం రవి కుమార్, రంజిత్ కుమార్, శ్రీకాంత్, రవి కిషోర్, హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు,అచ్యుత రాజు, ప్రవీణ్ ,రామ కోటయ్య, గుత్తా శంకర్రావు,రవికాంత్, అంగులూరి సుబ్బారావు, పూజల వెంకట కోటయ్య,పూజల కోటయ్య, అజయ్ కుమార్, బిక్కి నాగేశ్వరరావు ,పాషా, డాక్టర్ రమాదేవి సత్యనారాయణ రాజు దంపతులు,మన్ సూర్ ఆలీ, సిపిఐ నాయకులు ఇర్మియ తదితరులు పాల్గొన్నారు.

సాహితీ వేత్త దీవి రామ బ్రహ్మంకు పురస్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త దీవి రామ బ్రహ్మం తెలుగు వెలుగు వేదిక వారి జాతీయ పురస్కారం అందుకున్నట్లు జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుచ్చిబాబు తెలిపారు. బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయం లో జరిగిన అభినందన సభలో బుచ్చిబాబు మాట్లాడుతూ ఆదివారం గుంటూరు చుట్టుగుంటలోని పోలే రమ్మ దేవస్థానం ప్రాంగణంలో జరిగిన సాహితీ కార్యక్రమంలో ఆయనకు మహానంది పురస్కారం అందజేశారన్నారు. తెలుగు అధ్యాపకులుగా పని చేసి వి శ్రాంతి తీసు కుంటున్న రామ బ్రహ్మం ప్రామాణికమైన మోక్ష దర్శిని, ఆయుర్వేద దర్శిని, జగద్గురు వీర బ్రహ్మేంద్రుని తత్వ దర్శిని గ్రంథాలు రాశారన్నారు. అంతే గాక అనేక సాహితీ సమావేశాలలో సాహిత్య ఉపన్యాసాలు కూడా చేశారన్నారు. వీరి సాహితీ సేవను గుర్తించి తెలుగు వెలుగు వేదిక మహా నంది సాహితీ పురస్కారం అందజే శారన్నారు. వీరికి ఈ అవార్డు రావడంపై స్థానిక సాహితీవేత్తలు డాక్టర్ పివి సుబ్బారావు, పట్టణ ప్రముఖులు ఎవి శివయ్య, జె.భాస్కరరావు, ఎం.వెంకటేశ్వర్లు, కె.కోటేశ్వరరావు, చుక్కా విన్సెంట్ పాల్ అభినందనలు తెలిపారు.

ఉన్నచోటే స్థల పట్టాల కోసం ధర్నా, వినతులు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇప్పటిదాకా ఒకే ఊరిలో కలిసి బతుకుతున్నామని, ఇదే ఊరిలో ఉన్నచోటనే ఇళ్లస్థలాలకు పట్టాలిచ్చి తమ జీవనోపాధికి తోడ్పడాలని పేదలు కోరారు. ఈ మేరకు పట్టణంలోని అమరారెడ్డినగర్, యానాదులకాలనీ, కొత్తకాలనీ వాసులు బుధవారం 4, 5 వార్డుల సచివాలయం అధికారులకు అర్జీలు అందజేశారు. సిపిఎం ఆధ్వర్యంలో తొలుత సచివాలయాల ముందు కొత్తూరు పిడబ్ల్యుడి కట్ట మీద ఇళ్లను తొలగించవద్దని, నివాసం ఉంటున్న ఇళ్లను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ పేదలు ధర్నా చేశారు. అనంతరం దఫాలు దఫాలుగా సచివాలయాల వద్దకు వచ్చి మధ్యాహ్నం 12.30 వరకు అర్జీలు ఇస్తూనే ఉన్నారు. రెండు రోజులు ఈ ప్రాంతంలో సిపిఎం సర్వే నిర్వహించింది. అధిక శాతం మంది తాము ఉంటున్న ఇళ్లకే పట్టాలివ్వాలని సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు అర్జీలు పూర్తి చేసి అధికారులకు అందజేసి తమకు న్యాయం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాజధానిలో పేదలకు సెంటు స్థలం కేటాయించి, ఇక్కడ నుంచి ఖాళీ చేయమనడం న్యాయం కాదన్నారు. పేదల అవసరాలను, వారిని జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ ఉంటున్న పేదలకు అక్కడే స్థలాలను రెగ్యులరైజేషన్ చేసి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాల నుంచి సుమారు 500 కుటుంబాలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న స్థితిని ప్రజాప్రతినిధులు, అధికారులు గమనించాలని కోరారు. సెంటు స్థలం ఇవ్వడంతో ఇక్కడ ఇళ్ల తొలగిస్తారనే ఆందోళన పేదల్లో నెలకొందన్నారు. గత ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అనంతరం సిఎంకు కూడా వ్యక్తిగత అర్జీలు అధికారుల ద్వారా అందజేశారు. కార్యక్రమాల్లో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.కరుణాకరరావు, డి.విజయభాస్కరరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ముత్యాలరావు, వై.బర్నబస్, కె.మేరి, డి.యోహాన్, ఆచారి, దావీద్ పాల్గొన్నారు.

సచివాయం ఎదుట ధర్నా చేస్తున్న పేదలు, సిపిఎం నాయకులు

ఒప్పంద పత్రాలు చూపుతున్న వీసీ తదితరులు

పొద్దుతిరుగుడుపై అంగ్రు, హెచ్ఐఎల్ ఇండియా లిమిటెడ్ మధ్య ఒప్పందం

ప్రజాశక్తి - తాడికొండ

పొద్దుతిరుగుడు పంట విస్తీర్ణాన్ని పెంచేందుకు జాతీయస్థాయిలో ఎన్ఎఫ్ఎస్ఎం నూనె పంటల స్కీంలో భాగంగా ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ యూనివర్సిటీ (అంగ్రు), హెచ్ఐఎల్ ఇండియా లిమిటెడ్ అవగాహనకు వచ్చాయి. అధిక స్థాయిలో పొద్దుతిరుగుడు పంట హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేసేందుకు గాను బుధవారం ఒప్పందంను బుధవారం కుదుర్చుకున్నారు. ఈ విత్తనాలను మినీ కిట్ల రూపంలో రైతులకు అందిస్తామని ఇరు పక్షాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఒప్పంద పత్రాలు మార్చుకోగా కార్యక్రమంలో వీసీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు, విస్తరణ సంచాలకులు డైరెక్టర్ సీడ్స్ డాక్టర్ పి.సుబ్బరామిరెడ్డి, పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి, డీన్ డాక్టర్ పి.సుధాకర్, డీఎస్సీ డాక్టర్ పి.సాంబశివరావు, హెచ్ఐఎల్ లిమిటెడ్ ప్రతినిధులు అజిత్‌వర్మ, మేనేజర్ సీడ్ ప్రొడక్షన్ తేజరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ జస్వంత్ రావు

పారిశుధ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి-తెనాలి

వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో శానిటరీ సెక్రటరీలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్‌రావు చెప్పారు. కౌన్సిల్ హాల్లో బుధవారం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణలో పారిశుధ్య విభాగం అప్రమత్తంగా ఉండాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయించి సేకరించాలని ఆదేశిచారు. నూరు శాతం యూజర్ ఛార్జీలు వసూలు చేయాలన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కెహెచ్ నిర్మల, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పంట మొత్తం పోయినా ఒక్కరి పేరూ లేదు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

2002 -2023 సంవత్సరానికి సంబంధించి వాతావరణ బీమా మండలంలో ఏ ఒక్క రైతుకు అందలేదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పెదనందిపాడులో విలేకర్లతో మాట్లాడారు. అకాల వర్షాల వల్ల మండలంలో పెద్ద ఎత్తున పత్తి, మిరప, మొక్కజొన్న, శనగ పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం ప్రకటించిన వాతావరణ బీమా జాబితాలో మండలంలో ఎవరి పేరు లేకపోవడం దారుణమన్నారు. పెదనందిపాడుకు చెందిన కౌలు రైతు కాకుమాను చెన్నయ్యకు చెందిన 1.50 ఎకరాల్లో పత్తి సాగు చేయగా వర్షానికి పూర్తిగా దెబ్బతిందని చెప్పారు. కౌలుతో కలిపి రూ.50 వేలు ఖర్చయిందని, ఇటువంటి రైతులు మండలంలో చాలామంది ఉన్నారని చెప్పారు. మిరప పంటకు కూడా పెద్ద ఎత్తున రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రైతు భరోసా సిబ్బంది ప్రభుత్వానికి నివేదికలు అందజేసి పత్తి రైతులకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రభుత్వమే అమలు చేసి వాతావరణ, చీడపీడల వల్ల వచ్చే నష్టాల నుంచి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.చంద్రరావు, ఆర్.శివరామకృష్ణయ్య, చుక్కా యానాదులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ రీసర్వే

ప్రజాశక్తి - పెదనందిపాడు

భూ రీసర్వేను వేగవంతం చేయాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాయిశ్రీ, వాణి సూచించారు. ఈ అంశంపై తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సమీక్షించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ రీసర్వేను వేగంగా చేయాలని, కావాల్సిన వసతులను, సహాయ సిబ్బందిని అందించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సర్వే వల్ల రైతులకు జరిగే ప్రయోజనాన్ని వివరించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఒఎం సత్యనారాయణ, తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని, మండల సర్వేయర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

రైతులకు దారి మూసేసిన రైల్వే అధికారులు

అండర్ పాస్ వద్ద మూసేసి ఉన్న మార్గం

ప్రజాశక్తి - మంగళగిరి

కాజలో వందల ఏళ్ల నుంచి రైతులు రాక పోకలు సాగిస్తున్న రైల్వే అండర్ పాస్‌ను రైల్వే అధికారులు వారం కిందట మూసేశారు. ఎంటిఎంసి పరిధిలోని చెత్తను తెచ్చి రైల్వే ట్రాక్ సమీపంలో కుప్పలుగా పోస్తున్నారనే అంశాన్ని ఇందుకు కారణంగా చూపుతున్నట్లు తెలిసింది. కాజ గ్రామానికి పడమర వైపున వందెకరాల పొలాలుండగా ఇందులో మిర్చి, పత్తి, కూరగాయల పంటలు పండిస్తుంటారు. మరో వందెకరాల రియలెస్టేట్ ప్లాటులూ ఉన్నాయి. పొలం పనులకు రైతులు, కూలీలు, వాహనాలు స్థానిక రైల్వే అండర్ పాస్ నుండి పడమర డొంక మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. వందేళ్లకు పైగా ఇదే మార్గంలో రాకపోకలు సాగుతున్నాయి. తాజాగా రైల్వే అధికారుల చర్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పొలం పనులకు వెళ్తున్న క్రమంలో రాకపోకలకు వీల్లేకుండా అండర్ పాస్‌ను మూసేశారని స్థానిక రైతులు ఆగ్రహానికి గురవుతున్నారు. రైల్వే స్థలాల్లో చెత్త వేస్తే కార్పొరేషన్ అధికారులతో మాట్లాడుకోవాలేగాని రైతులను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం దుక్కులు దున్నడం, విత్తనాలు నాటడం తదితర పనులు చేసుకోవాల్సి ఉందని, ట్రాక్టర్లు, అరకలు, ద్విచక్ర వాహనాలేమీ వెళ్లడానికి వీల్లేకుండా వేసిన బంధనాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. దీనిపై అధికారుల, ప్రజాప్రతినిధులు సత్వరమే స్పందించాలంటున్నారు.

కంపెనీ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వద్ద 15వ రోజుకు కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వద్ద కార్మికులు చేపట్టిన నిరసన బుధవారం 15వ రోజుకు చేరింది. కార్మికులకు వేతన పెంపు క్యాంటీన్, మరుగుదొడ్ల, సౌకర్యాలు కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తున్నారు. యాజమాన్యం దిగివచ్చి సమస్యలను పరిష్కరించే వరకూ ఉద్యమిస్తామని సిఐటియు నాయకులు బాషా స్పష్టం చేశారు. అవవసరమైతే పూర్తిస్థాయి సమ్మెలకు దిగుతామన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్‌రెడ్డి, మీరాసాహెబ్, జిఎస్‌కె బాబు, వెంకటేశ్వర్లు, షేక్ బాజీ షరీఫ్, కె.వీర్రాజు, ఎస్.సంగీతరావు, వి.స్వామి, బి.ఉమామహేశ్వరరావు, బి.నాగరాజు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంగన్వాడీలు, నాయకులు

36 గంటల దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

అంగన్‌వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళగిరి ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు వి.దుర్గారావు డిమాండ్ చేశారు. జులై 10, 11 తేదీల్లో జరిగే 36 గంటల దీక్ష పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని ఎన్నికలప్పుడు జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై కలెక్టరేట్ వద్ద చేపట్టే దీక్షలను జయప్రదం చేయాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.

వర్సిటీ పరిశోధక విద్యార్థికి ఫెలోషిప్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

బయ్యా రాజేష్ కుమార్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ - హైదరాబాద్ (గవర్నమెంట్ బిజినెస్ స్కూల్) అందించే ప్రతిష్టాత్మక పరిశోధక ఫెలోషిప్‌నకు ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం, కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధక విద్యార్థి బయ్యా రాజేష్ కుమార్ ఎంపికయ్యారు. ప్రొఫెసర్ రామినేని శివరామప్రసాద్ గైడ్‌గా 'భారతదేశంలో వ్యాపార ఇంక్యుబేషన్ సెంటర్ల పనితీరు, స్టార్టప్‌లపై దాని ప్రభావం, ఒక అధ్యయనం' అంశంపై రాజేష్ పరిశోధన చేస్తున్నారు. ఈ ఫెలోషిప్ 3 దశల్లో జాతీయ స్థాయి ఎంపిక ప్రక్రియ ద్వారా నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాల నుండి 150 మంది పోటీ పడగా నలుగురినే ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి రాజేష్ ఒక్కరే ఎంపికవడం గమనార్హం. ఉత్తర ప్రదేశ్, కాశ్మీర్, తమిళనాడు నుండి మిగిలిన ముగ్గురు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ప్రతినెలా రూ.33 వేల చొప్పున మూడేళ్లపాటు పరిశోధక సహాయం అందుతుంది.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

చర్మకారుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామం ఎస్సీ మాదిగ పల్లెలో మాదిగ చర్మకారులకు అవగాహన చైతన్య కార్యక్రమం శావల్యాపురం మండలం ఏపీ చర్మకార సేవా సంఘం అధ్యక్షులు జుంజు యోహాను ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. మాదిగ చర్మకారులు 40 సంవత్సరాల వారు, డప్పు కళాకారులు 50 సంవత్సరాల వారు పెన్షన్ కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యఅతిథి వినుకొండ నియోజకవర్గ ఏపీ చర్మకార సేవా సంఘం అధ్యక్షులు మల్లవరపు రవికుమార్ మాట్లాడుతూ మాదిగ చర్మకారులు కులవృత్తి మరిచిపోవద్దని, చైతన్యంతో ఉండాలని మాదిగ చర్మకారులు పిల్లల చదువుకోవాలని సూచించారు. కాలనీలో సభ్యులు ఏసు పోగు సుబ్బారావు, మల్లవరపు నాగేశ్వరరావు, నంబూరు ప్రసాద్ రావు, వై.అంజయ్య, సిహెచ్ రోశయ్య, బిన్ని యాకోబు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ నిధులు విడుదల చేయండి

ప్రజాశక్తి - రెంటచింతల

అప్పులు చేసుకొని నిర్మించిన మినీ గో కులాలకు రావాల్సిన పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని టిడిపి రైతు విభాగం పల్నాడు జిల్లా కార్యదర్శి చెరెడ్డి కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా టిడిపి ప్రభుత్వ హాయంలో పది చోట్ల మినీ గోకులాలు నిర్మించారని నాలుగేళ్ల నుంచి పూర్తిస్థాయిలో నిధులు రాలేదన్నారు ఒక్కో గోకులానికి 1. 80 లక్షలు ఖర్చు కాగా 75 వేల రూపాయలు మాత్రమే మంజూరు చేశారన్నారు మిగతా నిధులకు వడ్డీలు చెల్లించడమే సరిపోతోందని విమర్శించారు .

రాష్ట్రంలో సహకార డెయిరీలు నిర్వీర్యం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జగన్ అంటే మాట తప్పడం.. మడ ప తిప్పడం అన్న ప్రజల విమర్శలను నిజం చేసేందుకే రాష్ట్రంలో సహకార డెయిరీలను నిర్వీర్యం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. బుధవారం స్థానిక కళా మందిర్ సెంటర్ లో చీరాల బస్టాండ్ ఎదుగా ఉన్న సంఘం డైరీ పాల ఉ త్పత్తి కేంద్రం వద్ద సెల్ఫీ దిగి అనంతర ము విలేకరులతో మాట్లా డారు. గుజరాత్‌కు చెందిన అమూల్ పై వల్ల మాలిన ప్రేమ ఎందుకో సీఎం జగన్ చెప్పాలని ప్రత్తిపటి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాల సేకరణను ఇబ్బంది పెట్టేలా ఉన్న అమూల్ సంస్థను అందరూ వ్యతిరేకించాల ని అన్నారు.

నారా ఫౌండేషన్ కార్యక్రమాల్లో పాల్గొనొద్దు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీ పేరుతో నారా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్తమ లకు తెలుగు దేశం పార్టీకి ఎటు వంటి సంబంధం లేదని పల్నాడు జిల్లా పా ర్టీ అధ్యక్షులు జి.వి.ఆంజ నేయులు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఆ సంస్థ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని తెలిపారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో మహాత్మా గాంధి ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనిదినాలు కల్పించడంతో పాటు మొత్తం పని దినాలు కోటికి పెంచేలా చర్యలు చేపట్టాలని దిశ జిల్లా స్థాయి అబివృద్ధి, సమన్వయ మానిటరింగ్ కమిటి చైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పరిషత్ ఆధ్వర్యములో కేంద్ర ప్రభుత్వం దిశ కార్యాక్రమం కింద అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ వివిధ పనులకు కూడా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి డిమాండ్ ఆధారంగా సుమారు రెండు వేల ఎకరాలలో ఉద్యానవన పంటలకు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు. అమృత్ సరోవర్ కింద మంజూరైన 75 పనులు విషయమై సంబంధిత అధికారి సమావేశంలో వివరించారు. డిమాండ్ గుర్తించి వారం రోజులలో వివరాలు అందచేయాలని సంబధిత అధికారికి సూచించారు. 2,3 ఎకరాల విస్తీర్ణము గల చెరువులను గుర్తించి వివరాలు అందించాలన్నారు. ఈ- క్రాప్ బుకింగ్ ఎంతవరకు వచ్చింది, గత ఏడాది ఈ ఏడాది పెంపుదలకు సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎరువులు, ఫెర్టిలైజర్ లవంటి కొరత రానీయకుండా చూడాలన్నారు. అనంతరం జాతీయ రహదారులు విస్తరణ, జల జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలపై చర్చించారు.ఈ కార్యక్రమానికి మెంబర్ సెక్రటరీగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ దిశా కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జల జీవన్ మిషన్,వ్యవసాయ, మహాత్మా గాంధి ఉపాధి హామీ పథక అమలు, జాతీయ రహదారులు విస్తరణ,రైల్వే పనులు వివరాలు తదితర అంశాల పురోగతిపై చర్చించడమే దిశ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నాగార్జునసాగర్ ప్రస్తుత నీటి మట్టం ఎంత, అవసరమైన నీటికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తెలంగాణా రాష్ట్రంతో చర్చించి అవసరమైన నీటిని పొందే విధంగా చర్యలు చేపట్టాని సూచించారు. ఎమ్మెల్సి మర్రి

సమీక్షలో మాట్లాడుతున్న ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు. చిత్రంలో కలెక్టర్ శివశంకర్ తదితరులు

రాజశేఖర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, నంబూరి శంకరరావు తదితరులు పలు అంశాలపై సమస్యలను వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డి ఆర్.డి.ఎ పిడి బాలు నాయక్, రోడ్లు భవనాల శాఖ అధికారి రాజా నాయక్, వ్యవసాయ శాఖాధికారి మురళి. ఉద్యాన వన శాఖాధికారిం బెన్ని, ఐ.సి.డి.యస్.అధిఆకారి అరుణ, ఎన్.యస్.ఫై యస్.ఈ. వరలక్ష్మి పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నివారణకు కృషి

మాతా శిశు మరణాల నివారణకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందనహాల్ జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షతన మాత మరణాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మాత మరణాలు సంభవించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన ముటుకూరు, కారంపూడి, కావూరు వైద్యులు మరియు సిబ్బంది, ప్రైవేట్ ప్రభుత్వ గైనకాలజిస్టులు పాలొన్నారు. ఆయా మరణాలకు గల కారణాలను విచారించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరలో జిల్లాలో అన్ని విద్యా కేంద్రాలలో హిమోగ్లోబిన్ ప్రోగ్రెస్ కార్డులను ప్రవేశపెట్టి విద్యను అభ్యసించే బాలికల కోసం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.శోభారాణి , డిఎఒ బి.గీతాంజలి , గైనకాలజిస్ట్ మంత్రు నాయక్, నాగ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కాన్ సెంటర్లపై చర్యలు

నిబంధనలు పాటించని స్కాన్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రొప్రైట్ అథారిటీ కమిటీ సమావేశం బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 3 స్కాన్ సెంటర్, 8 రెన్యూవల్స్, మార్పుల కోసం 6.. లింగ నిర్ధారణ చట్టం కింద నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. సమావేశం అనంతరం వీటికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ చట్టము 1994 ను సమర్ధ వంతంగా అమలు చేయాలని, ఈ చట్టం పరిధిని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు 151 ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టం పరిధి కింద అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. వీరందరూ కూడా చట్టం ప్రకారం అన్ని రికార్డ్స్ నిర్వహించాలని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.వసంత కిరణ్, రెడ్ క్రాస్ సొసైటీ, డాక్టర్ బి గీతాంజలి , నోడల్ ఆఫీసర్, డిఎం అండ్‌హెచ్ఒ డాక్టర్ జి. శోభారాణి, దిశా డిఎస్పీ రవిచంద్ర, డిప్యూటీ డెమో కె. సాంబశివరావు, షైక్ ఖాజావలి పాల్గొన్నారు.

అధిక ధరలను నియంత్రించండి

ప్రజాశక్తి-అమరావతి

ఎంఆర్‌పిని మించి మిర్చి విత్తనాలను వ్యాపా రస్తులు అమ్ముతున్నారని, కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ ద్వారా సొమ్ము చేసుకుంటున్నారని పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆరోపించారు. అమరావతి మండలం లింగాపురంలో బుధవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయమై అధికారులు స్పందించి ఆయా దుకాణాలపై చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్ బి కె సెంటర్ల ద్వారా రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన

మాట్లాడుతున్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి

విత్తనాలు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఆచరణలో శూన్యమని విమర్శించారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ దోపిడీ ఆపకపోతే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ముప్పేర.ఉదయ శంకర్, సురేంద్ర పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

ప్రజాశక్తి-నకరికల్లు

నకరికల్లు తహశీల్దారుగా కటకం నగేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సత్తెనపల్లి, రాజుపాలెం, ఈపూరు మండలాల్లో పనిచేసి బదిలీపై నకరికల్లు వచ్చినట్టు తెలిపారు. నగేష్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే రైతులకు అందుబాటులో ఉండి రెవెన్యూ సేవలను త్వరత గతిన పరిష్కరిస్తామని, మండలంలో జరుగుతున్న రీ సర్వే పనులకు రైతులందరూ సహకారం అందజేయాలని కోరారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు

రహదారిపై వరి నాట్లతో నిరసన

ప్రజాశక్తి - వినుకొండ

కొండపై ఘాట్ రోడ్డు అంటూ డబ్బాలు కొట్టే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుకి వినుకొండ-దొండపాడు, వినుకొండ-నాగులవరం వెళ్లే రోడ్లు గోతుల మయమై ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనబడకపోవడం సిగ్గుచేటని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. అధ్వానంగా ఉన్న రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం దొండపాడు నుండి వినకొండ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్వానంగా ఉన్న రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమం అని చెప్పకుంటున్న పాలకులకు ప్రజా సమస్యలు పట్టవాని ప్రశ్నించారు. దొండపాడు చేపల చెరువు

హాయకట్టు రైతులను ఆదుకోవాలని, చెరువు నీటిని తాగు సాగునీటికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మారుతి వరప్రసాద్, శ్రీనివాసరావు, రాము,తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీలను ఇబ్బందికి పెడుతున్న ముఖ్యమంత్రి'

ప్రజాశక్తి - వినుకొండ

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం దళితుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ నాడు అధికారంలోకి రావడానికి ఎస్సీలను అడ్డం పెట్టుకున్న జగన్ , నేడు అదే ఎస్సీలను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎవరైతే వైసిపి వారి తప్పుల్ని ఎత్తి చూపుతూ ఉంటారో వారిని తిట్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఇలాంటి నీచమైన ఆలోచనలు మానుకోకపోతే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు బాల గురవయ్య,నియోజక వర్గ ఎస్సీ సెల్ ఈశ్వరయ్య , ఈపూరు మండల ఎస్సీ సెల్ శాంసన్, నూజెండ్ల మండల ఎస్సీ సెల్ బర్న,బొల్లాపల్లి మండల ఎస్సీ సెల్ నాయకులు నాసరయ్య,ప్రసాద్,మోషే,బ్రహ్మ నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రసంశా పత్రాలను అందిస్తున్న వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ మురుగన్

వ్యవసాయం అంటే రేపటి తరానికి భవిష్యత్‌ను అందించటమే

కెఎల్ డీమ్డ్ టుబి యూనిర్సిటీ ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

వ్యవసాయమంటే రేపటి తరానికి భవిష్యత్తును అందించడమేనని కెఎల్ డీమ్డ్ టుబి యూనిర్శిటీ ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు అన్నారు. వ్యవసాయ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వ్యవసాయ దినోత్సవవాన్ని బుధవారం నిర్వహించారు. యుఎస్‌ఎ నుండి డాక్టర్ మహంతి పాల్గొని వ్యసాయంలో తలెత్తిన వివిధ మార్పులపై వివరించారు. డాక్టర్ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ రేపటి తరానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడుకుంటూ ముందుకువెళ్లడమే ఆధునిక వ్యవసాయానికి దర్పణమని అన్నారు. రైతుల సహకారాన్ని గౌరవించడం, గుర్తించడం ఎంతో ముఖ్యమన్నారు. రైతుల సామాజిక, ఆర్థిక శ్రేయస్సును రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమం కోసం భారత మొదటి కిసాన్ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. వీసీ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వీసీ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్, విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ మురగన్ పాల్గొన్నారు.

29న 2013 బ్యాచ్ విద్యార్థుల సమావేశం

కెఎల్‌యులో 2013లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థుల సమావేశం 29న నిర్వహిస్తామని పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. వడ్డేశ్వరం క్యాంపస్‌లో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి.పార్ధసారథివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ప్రో వీసీ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, సిఎస్ఇ - ఆనర్స్ విభాగం డిప్యూటీ హెచ్‌ఒడి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, నాణ్యతా ప్రమాణాల డీన్ డాక్టర్ కె.రామకృష్ణ, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్‌లో కొనసాగుతున్న తూటికాడ తొలగింపు

ప్రజాశక్తి-తాడేపల్లి

వర్షాలు మొదలయ్యాయి. గుంటూరు ఛానల్‌లో పెద్దఎత్తున గుర్రపుడెక్క, తూటుకాడ పెద్దఎత్తున పేరుకుపోయింది. ఛానల్ కనబడకుండా అల్లుకుపోయింది. వేసవిలో చేపట్టాల్సిన పనులు అధికారులు ప్రస్తుతం చేపట్టడం పట్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఛానల్‌లో పూడికతీసిన తూటుకాడను కాలువ ఒడ్డునే పడేయడంతో మళ్లీ కాల్వలోకి జారిపోయే అవకాశం ఉంది. రూ.1.44 కోట్లతో కృష్ణానది నుంచి 47 కిలోమీటర్ల మేర గుంటూరు చానల్ కాల్వలో పేరుకుపోయిన తూటుకాడ పనులను అధికారులు ఇటీవల ప్రారంభించారు. తూటుకాడతో పాటు ఓ బ్రిడ్జికి మరమ్మతులు చేస్తామని గుంటూరు ఛానల్ డిఇ కృష్ణ తెలిపారు. కృష్ణానది నుంచి ఉండవల్లి జామాయిల్ తోట వరకు తూటుకాడ తీయడంతో ఛానల్ స్వచ్ఛంగా కనిపిస్తోంది. తీసిన తూటుకాడను పక్కనే పడేయడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు. తూటుకాడను బయటకు తరలిస్తే ఛానల్ కొంతకాలమైనా స్వచ్ఛంగా ఉంటుందని అంటున్నారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కుంచనపల్లికి చెందిన చిరువ్యాపారి గండికోట హనుమంతరావుకు తోపుడు బండిని టిడిపి తాడేపల్లి మండల కార్యాలయం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.సుబ్బారావు, నాయకులు కె.మహేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రమేష్, కె.భరత్‌కుమార్, ఎస్సీ సెల్ నాయకులు కె.ప్రసాద్, లూర్దు రాజ్ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు నేడు రేబిస్ టీకాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి తాడేపల్లి పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేస్తామని పశువైద్యాధికారి నరేంద్రరెడ్డి తెలిపారు. కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పదో తేదీకి మగ్గాల షెడ్డు నిర్మాణం పూర్తవ్వాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంగళగిరి

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సూచించారు. స్థానిక కోర్టుల ప్రాంగణాన్ని బుధవారం సందర్శించిన ఎమ్మెల్యే.. అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పిపిల కోసం మూడు రేకుల షెడ్లను నిర్మించాలని, వర్షాకాలంలో కోర్టు ఆవరణలో నీరు నిలవకుండా డ్రెయినేజీ నిర్మాణంతో పాటు సీసీ రహదారిని నిర్మించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ ఆవరణలో సిబ్బంది వాహనాల పార్కింగ్ నిమిత్తం షెడ్డు నిర్మించాలన్నారు. రాజీవ్ గహకల్ప ఆవరణలోని చేనేత మగ్గాల షెడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి పరిశీలించారు. ఈనెల 10వ తేదీ నాటికి చేనేత మగ్గాల షెడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. చేనేత మగ్గాల షెడ్లకు వీలైనంత త్వరితగతిన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. రాజీవ్ గహకల్ప ఆవరణలో రూ.7 కోట్లతో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను, అదే ఆవరణలో తుది దశకు చేరుకున్న పద్మశాలీయ, రజక కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట హ్యాండ్‌లూమ్ ఏడీ వనజ, విద్యుత్ ఎస్ఇ డాక్టర్ విజయ్ కుమార్, వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.మల్లేశ్వరరావు, నాయకులు ఎమ్‌డీ ఫిరోజ్, ఎ.రాజేష్ పాల్గొన్నారు.

యార్డు ఆదాయాన్నీ దోచుకుంటున్నారు

ప్రజాశక్తి-దుగ్గిరాల

రహదారిపై ఉన్న గుంత వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న టిడిపి నాయకులు

కేసుల మాఫీ కోసం రాష్ట్రంలో డెయిరీలను వదిలివేసి గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్‌కు రాష్ట్ర సంపదను ముఖ్యమంత్రి జగన్ దోచిపెడుతున్నారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ రథయాత్రను మండల కేంద్రమైన దుగ్గిరాలలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో పుల్లారావు మాట్లాడుతూ తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు క్వింటాళ్ పసుపును రూ.6500కు కొనేలా కేంద్రాన్ని ప్రారంభించామని, ప్రస్తుతం రైతుకు పెట్టుబడి పెరిగిన నేపథ్యంలో రూ.10 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలకు రూ.2.75 లక్షల బకాయిలు దారుణమన్నారు. సిఎం గాల్లో తిరుగుతున్నారని, అందుకే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లను పట్టించుకోవడం లేదని ఎద్దేవ చేశారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో అత్యధిక ధనవంతుడు కావాలనే దురాశతో జగన్ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల నుండి మార్కెటింగ్ యార్డుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, యార్డు డబ్బునూ దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతు భక్షక కేంద్రాలుగా ఆర్‌బికెలు మారాయన్నారు. ఇదిలా ఉండగా యాత్ర స్థానిక ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్ నుండి ప్రారంభమై యార్డుకు చేరింది. పోలీస్ స్టేషన్ వద్ద అధ్వానంగా రోడ్డుపై ఉన్న గుంత వద్ద సెల్ఫీలు దిగారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నాయకులు ఎన్.అబద్దయ్య, కె.శ్రీఅనిత, జి.వెంకటరావు, పి.శ్రీనివాసరావు, టి.సీతారామయ్య, ఎన్.శ్రీనివాసరావు, కోటేశ్వరావు, బాబు, బాషా పాల్గొన్నారు.

దుగ్గిరాలలో ప్రారంభమైన టిడిపి యాత్రలో నాయకులు విమర్శలు

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన పాలక వర్గం

పెదకాకాని శివాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తెనాలి

పెదకాకాని శివాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం సహాయక కమిషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డి ధర్మకర్తల మండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తలుగా అమ్మిశెట్టి శివశంకరరావు, గజ్జల సుబ్బాయమ్మ, కొమ్మూరి శివరత్నాలు, తోట రవీంద్ర, కరంకి నాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమ్మల వెంకటరీవు, చీడిపూడి అరుణ, పాలడుగు వెంకటేశ్వరరావు, మందాళ జ్యోతి, కాట్రోతు పార్వతి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాద్ నియమితులయ్యారు. వీరి ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్‌గా అమ్మిశెట్టి శివశంకరరావును ఎన్నుకున్నట్లు సహాయక కమిషనర్ తెలిపారు. నూతన పాలక వర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పుస్తకావిష్కరణలో శ్రీరామ్, డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి

టెట్రాయిట్‌లో 'అవతార పురుషుడు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

ఎన్టీఆర్ జీవిత విశేషాలతో పట్టణానికి చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని రూపొందించిన 'అవతార పురుషుడు' పుస్తకావిష్కరణ అమెరికాలోని టెట్రాయిట్‌లో జరిగింది. ఆదివారం నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పరిటాల శ్రీరామ్ ఆవిష్కరించారని హకీంజాని బుధవారం తెలిపారు. గుళ్ళపల్లి రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రంథ ప్రచురణకర్త డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, సునీల్ పంత్ర, కిరణ్ దుగ్గిరాల, పి.కోటేశ్వరరావు, సిహెచ్ రాంప్రసాద్, ఉమ ఓమ్మి, కెనడాకు చెందిన సుమంత్ సుంకర, అనిల్ లింగమనేని, శ్రీరామ్ కడియాల, కల్యాణ్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

వై.కోదండరామిరెడ్డి

వై.రమణయ్య

రోటరీ క్లబ్ ఆఫ్ పెదనందిపాడు 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షులుగా యన్నం కోదండరామిరెడ్డి, కార్యదర్శిగా ఎలిశెట్టి రమణయ్య, కోశాధికారిగా ఎన్‌విఎస్ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు క్లబ్ అధ్యక్షులు కె.విక్టర్ జాన్‌పాల్ బుధవారం తెలిపారు. వారితోపాటు వివిధ విభాగాలకు డైరెక్టర్లనూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని, ఈనెల 16న నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా 18 మంది విద్యార్థినులకు రోటరీ క్లబ్ తరఫున సైకళ్లను అందజేయనున్నట్లు విక్టర్ జాన్‌పాల్ వెల్లడించారు.

50 వేల సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

కౌలు రైతులందరికీ సీసీఆర్‌సి కార్డులు మంజూరు అయ్యేలా వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, కలెక్టరేట్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జగనన్నకు చెబుదాం, వ్యవసాయశాఖ, గ్రామ వార్డు సచివాలయాల సేవలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దారు, ఎంపీడీవో, పంచాయితీరాజ్ ఇంజినీరింగ్, మండల వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలు సాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు లేకుండా రైతు భరోసా కేంద్రాల్లో అవసరం మేరకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయశాఖ సహాయకులు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పంటల సాగుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. లక్ష్యం మేరకు 50 వేల సీసీఆర్సీ కార్డులు కచ్చితంగా మంజూరు చేయాలని స్పష్టం చేశారు. సీసీఆర్‌సి కార్డుదారులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు మంజూరును మండల స్థాయి వ్యవసాయ అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించి నివేదిక అందించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల్లో రూఫ్ లెవల్, అపైన పూర్తి అయిన భవనాలను సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, ఫినిషింగ్‌లో ఉన్న భవనాల పెండింగ్ పనులు జూలై చివరి నాటికి పూర్తి చేసి సంబంధిత శాఖలకు అందించాలని చెప్పారు. లక్ష్యాల మేరకు భవన నిర్మాణాల పురోగతి లేని మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణ ఏజెన్సీలతో నిరంతరం పర్యవేక్షించి పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా నిర్వహించాలన్నారు. వాలంటీర్ల సర్వేలో వచ్చిన దరఖాస్తులకు ఎప్పటికప్పుడు టోకేన్ నెంబర్లు కేటాయించి ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేసి ధ్రువ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పంచాయ తీరాజ్ ఎస్.ఈ.బ్రహ్మయ్య, సీపీఓ శేషశ్రీ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసే డీలర్లపై చర్యలు

- చట్టాలను అనుసరించి వ్యాపారం చేసుకోవాలి
- డీలర్లతో పల్నాడు జిల్లాస్థాయి సమవేశంలో ఎంపీ, కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

వ్యవసాయ వనరుల నాణ్యత ఆధారంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు డీలరులు సాగుకు అందించాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్‌హాల్ నందు బుధవారం వ్యవసాయ శాఖ, విజిలెన్స్ శాఖ పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విత్తన, ఎరువుల, పురుగు మందుల డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ వ్యవసాయం చేస్తున్న రైతులు డీలర్లకు బ్యాంక్ వంటి వారని అటువంటి రైతులను మోసం చేయాలని చూస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలే ఆధారమన్నారు. అటువంటి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను డీలర్లు వ్యవసాయానికి అనుగుణంగా అందించాలని ఆదేశించారు. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం, పోలీస్, విజిలెన్స్ అధికారులు పర్య వేక్షణ తప్పనిసరిగా ఉంటుందని చెప్పారు. రైతులకు ఇబ్బందులు లేకుండా డీలర్లు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, తద్వారా డీలర్లకు మేలు జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వివరాలను డీలర్లకు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జెసి శ్యామ్‌ప్రసాద్, జిల్లా ఎస్‌పి రవిశంకర్‌రెడ్డి, విజిలెన్స్ ఎస్‌పి ఈశ్వరరావు, కమిషనరేట్ జెడి కృపాదాస్, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో భారీ వర్షం - లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రోడ్డు మీద ప్రవహిస్తున్న వర్షం, మురుగు నీరు

నైరుతీ రుతుపవనాల ప్రభావంతో సత్తెనపల్లిలో భారీ వర్షం కురిసింది. వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మురుగు కాల్వలు పోంగిపొర్లి ప్రవహించాయి. నాగన్నకుంట ప్రాంతంలో ప్రధాన మురుగు కాల్వ పొంగి పొర్లి రోడ్లు మీద ప్రవహించాయి. ఇళ్ళ ముందర మురుగునీరు ప్రవహించడంతో ప్రజలు, వర్షపు నీరు రోడ్లు మీద ప్రవహించటంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. మురుగు కాల్వలు సక్రమంగా పూడిక తీయకపోవటంతో చిన్న పాటి వర్షానికే మురుగు కాల్వలు పొంగుతున్నాయి. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవటం లేదని. నాగన్నకుంట ప్రాంత వాసులు వాపోతున్నారు.మురుగు కాల్వలు శుభ్రం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కొనసాగుతున ఉపాధ్యాయుల ప్రమోషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని పరీక్ష భవన్‌లో బుధవారం జరిగిన స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ల కౌన్సెలింగ్‌లో 21 మంది పిఇటిలు స్కూల్ అసిస్టెంట్ (పిడి)గా, అర్హత గల సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల నుండి 53 మంది స్కూల్ అసిస్టెంట్ (సోషల్) ప్రమోషన్లు పొందారని డిఇఒ పి.శైలజ తెలిపారు. గురువారం ఉదయం 9 గంటల నుండి గుంటూరు పాతబస్టాండ్‌లోని పరీక్ష భవన్‌లో స్కూల్ అసిస్టెంట్ (లెక్కలు), స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) , స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్), మధ్యాహ్నం 2 గంటలకు స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీషు) పదోన్నతుల కౌన్సెలింగ్ ఉంటుందని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సమయానికి హాజరు కావాలని డిఇఒ సూచించారు.

చార్జింగ్ పాయింట్స్ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్‌లో భాగంగా నగరంలో చేపట్టిన గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు (జిటిఎస్), ఈ-ఆటోల ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు పనులను వేగంగా చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో బుధవారం సమీక్షించారు. నగరంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్‌లో భాగంగా నగరంలో గుర్తించిన ప్రాంతాల్లో జిటిఎస్‌ల నిర్మాణ పనులను ఈఈలు భాధ్యత తీసుకొని వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వార్డు సచివాలయాల వారీగా ఈ-ఆటోలు అందుబాటులోకి వచ్చినందున వాటికి అవసరమైన ఛార్జింగ్ పాయింట్స్‌ను అందుబాటులోని రిజర్వాయర్ పరిసరాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఆటోకు జిపిఎస్ ఏర్పాటు చేసి, ప్రతి రోజు ఆటోల ట్రిప్పుల వివరాల నివేదిక ఇవ్వాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజారోగ్య విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమోదించిన అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని, పనులను ఏఈలు ప్రత్యేక భాధ్యత తీసుకొని పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిపై ఈఈల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, ప్రస్తుతం తరగతులు జరుగుతున్నందున విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం, ఎన్.క్యాప్ నిధులతో చేపట్టే పనులు నిర్దేశిత గడువు మేరకు జరగడం లేదని, వాటిని ఆయా ప్రాంత డిఈఈలు ప్రత్యేక శ్రద్ధతో వేగవంతం చేయాలని ఆదేశించారు. ఐలాండ్స్ పనులకు టెండర్ పొంది నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లతో ఈఈలు మాట్లాడి పనుల వేగవంతం చేయాలన్నారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలన్నారు. ఏఈలు తమ పరిధిలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రాకుండా పర్యవేక్షించాలని, సచివాలయాల వారిగా ఎమినిటి కార్యదర్శులు పైప్‌లైన్ లీకులు, కలుషిత నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశంలో ఎస్ఈ భాస్కర్, ఈఈలు సుందర్రామిరెడ్డి, శాంతిరాజు, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కన్నెగంటి హనుమంతు చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

ప్రజాశక్తి-దుర్గి

స్వాతంత్ర్య సమరయోధుడు, పుల్లరి ఉద్యమ పోరాట యోధుడు కన్నెగంటి హనుమంతు ఘాట్‌ను ప్రముఖ జర్నలిస్టు, నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుధవారం సందర్శించారు. దుర్గిలోని నాగార్జున శిల్పకళాశాల అధిపతి చెన్నుపాటి శ్రీనివాసాచారి ఆహ్వానంపై చరిత్రకారుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి కోలగుట్ల శివారులో ఉన్న కన్నెగంటి ఘాట్‌ను సందర్శించి నివాళులు అర్పించారు. మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ కన్నెగంటి హనుమంతు, ఆయన సహచరులు పుల్లరి ఉద్యమ పోరాటయోధులు బీర్నీడి కోటయ్య చరిత్రలపై సమగ్ర పరిశోధన జరగాలని అన్నారు. ప్రాణం సైతం లెక్కచేయకుండా, బ్రిటిష్ వారిని ఎదిరించిన త్యాగమూర్తి హనుమంతు జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కన్నెగంటి హనుమంతు మనవడు కన్నెగంటి కృష్ణ, బీర్నీడి కోటయ్య అనువంశికుడు రోశయ్య, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి దశరథరామిరెడ్డి, కోలగట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.